





అవార్డులు అందుకుంటున్న సునీతా కృష్ణన్, జమున, చుక్కా రామయ్య

# అక్కినేని పురస్కారాలు ప్రదానం

**ఫిలింనగర్, న్యూస్‌టుడే:** అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా అంతర్జాతీయ పురస్కారాల ప్రదానం ఫిలింనగర్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ (ఎఫ్ఎన్ సీసీ)లో ఆదివారం రాత్రి కనులపండువగా జరిగింది. 'నవరత్నాలు' పేరుతో వివిధ రంగాల్లో అత్యున్నత సేవలు అందించిన వారిని సత్కరించారు. ఈ కార్య క్రమానికి హాజరైన అక్కినేని నాగేశ్వరరావు కుమార్తె నాగసుశీల, మనమళ్లు సుమంత్, సుశాంక్‌లతో పాటు అలనాటి సినీ నటిమణులు జమున, కృష్ణవేణి హాజరై పలువురికి పురస్కారాలు ప్రదానం చేశారు. విద్యా రంగం నుంచి 'విద్యా రత్న' పురస్కారం ప్రముఖ విద్యా వేత్త, ఎమ్మెల్సీ చుక్కా రామయ్య, 'విశిష్ట వ్యాపార రత్న'ను ఏవీఆర్ చౌదరి, 'రంగస్థల రత్న'ను కర్నాటి లక్ష్మీ నరసయ్య, 'వైద్య రత్న'ను డా॥గుల్లా సూర్యప్రకాశ్, 'సేవా రత్న'ను ప్రజ్వల సంస్థ నిర్వా హకురాలు డా॥సునితా కృష్ణన్, 'కళారత్న'ను నల్లా విజయ్, 'యువ రత్న'ను ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన పూర్ణా మలావత్‌లకు అక్కినేని అంతర్జాతీయ పురస్కారాలను స్వీకరించారు. నట శేఖర కృష్ణకు జీవిత సాఫల్య పురస్కారం, 'సినీ రత్న' పురస్కారం సినీ నటుడు కైకాల సత్యనారాయణ అందుకోవాల్సి ఉన్నా వారు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా చేనేత కళాకారుడు నల్లా విజయ్ నేసిన చీరను అగ్గిపెట్టెలో పెట్టి నాగ సుశీలకు అందజేశారు. కార్యక్ర మంలో అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడు డా॥ప్రసాద్ తోటకూర, కార్యదర్శి శారదా అకునూరి, డైరెక్టర్స్ డా॥శ్రీనివాస్‌రెడ్డి, భక్తవత్సల పాల్గొన్నారు.